ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.03.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వన్యప్రాణుల సంరక్షణకు తోడ్పాటునందించేందుకు సాంప్రదాయ విజ్ఞానాన్ని , కృత్రిమ మేధను వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. పాడి పరిశ్రమ దేశాభివృద్ధికి దోహదపడటమే కాకుండా , గ్రామీణాభివృద్ధికి, చిన్న రైతుల శ్రేయస్సుకు కూడా గణనీయంగా దోహదపడుతుందని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా అన్నారు.

3. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 8వ విజిటర్స్ అవార్డులు ప్రదానం చేశారు.

4. విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ బ్రిటన్, ఐర్లాండ్ దేశా ల పర్యటనకు రేపు బయలు దేరి వెళతారు.

**PM- GUJRAT MEETING**

వన్యప్రాణుల సంరక్షణకు తోడ్పాటునందించేందుకు సాంప్రదాయ విజ్ఞానాన్ని , కృత్రిమ మేధను వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. BISAG-N, ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాతో కలిసి కార్చిచ్చు, వన్యప్రాణుల సంఘర్షణ నిర్వహణ కోసం కృత్రిమ మేధ , మెషిన్ లెర్నింగ్ , జియోస్పేషియల్ మ్యాపింగ్ ను ఉపయోగించా లని కూడా మోదీ పునరుద్ఘాటించారు . ఈరోజు ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం సందర్భంగా

జునాగఢ్ జిల్లాలోని ససన్ గిర్‌లో జాతీయ వన్యప్రాణి సంరక్షణా బోర్డ్ 7వ సమావేశానికి అధ్యక్షత వహి స్తూ... ఈ ప్రాంతాల్లోని స్థానిక జనాభా , గ్రామస్తుల కు డాల్ఫిన్ల సంరక్షణపై అవగాహన కల్పించాలని చెప్పారు. డాల్ఫిన్ నివాస ప్రాంతాలలో బడి పిల్లలకు సందర్శనను ఏర్పాటు చేయాలని సూచించారు. జునాగఢ్‌లో వన్యప్రాణుల కోసం జాతీయ సంరక్షణ కేంద్రానికి మోదీ శంకుస్థాపన చేశారు.

**NSD**

**SHAH - GOA CRIMINAL LAW**

గోవాలో కొత్త క్రిమినల్ చట్టాల అమలుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు న్యూఢిల్లీలో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నారు. గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్ , సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజర య్యారు. గోవాలోని పోలీసులు , జైళ్లు, ప్రాసిక్యూషన్, ఫోరెన్సిక్‌లకు సంబంధించిన వివిధ కొత్త నిబంధనల అమలు , ప్రస్తుత స్థితిని సమావేశంలో సమీక్షిస్తున్నారు. కొత్త క్రిమినల్ చట్టాలు గతేడాది జులై 1న దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. భారతదేశ న్యాయ వ్యవస్థను మరింత పారదర్శకంగా , సమర్థవంతంగా, సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**NSD**

## WORLD WILDLIFE DAY

ఈరోజు ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం. దేశంలో వన్యప్రాణి సంరక్షణకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా వన్యప్రాణుల వారసత్వాన్ని కాపాడేందుకు కేంద్ర పర్యావరణ అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ విధానాలు, నిబంధనలు, చట్టపరమైన చర్యలతో కూడిన ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించింది. కాగా భూమి పై ఉన్న జీవవైవిధ్యాన్ని పరిరక్షించే బాధ్యత లను నెరవేరుస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మో దీ పిలుపునిచ్చారు . ఈరోజు ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ సందర్భంగా ఆయన ఒక సందేశం ఇస్తూ... భావి తరాల కోసం పర్యావరణాన్ని కాపాడవలసిన అవసరం ఉందని అన్నారు. వన్యప్రాణి సంరక్షణ విషయంలో మన దేశం గట్టిగా కృషి చేస్తోందని

అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ మాట్లాడుతూ... భూమిపై ప్రతి ప్రాణికి తనకంటూ ఒక పాత్ర ఉందని భూగ్రహాన్ని కాపాడుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.

**NSD**

**PREZ. - AWARD EARLY**

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 8వ విజిటర్స్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముర్ము... దేశంలో అనేక విద్యా సంస్థలకు ప్రపంచ స్థాయి గుర్తింపు సాధించే సమర్థత ఉందని అన్నారు. మన దేశంలో మరింత పరిశోధనను ప్రోత్సహించాలని కోరారు. కృత్రిమ మేధ రంగంలో కొత్త చర్యలు చేపట్టాలని రాష్ట్రపతి ఉన్నత విద్యా సంస్థల అధిపతులను కోరారు.

**సౌండ్ బైట్ ... ముర్ము**

**NSD**

**JAISHANKAR-UK**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ బ్రిటన్, ఐర్లాండ్ దేశాలలో పర్యటనకు రేపు బయలు దేరి వెళతారు. భారత్, బ్రిటన్ దేశాలు రక్షణ, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాలతో సహా విభిన్న రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలు పంచుకుంటున్నాయి. పర్యటన సందర్భంగా, విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ దేశ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో చర్చలు జరుపుతారు. పలువురు ఇతర ప్రముఖులను కలుస్తారు. ఐర్లాండ్‌లో రెండు రోజుల పర్యటనలో, డాక్టర్ జైశంకర్ ఐర్లాండ్ విదేశింగ మంత్రి సైమన్ హారిస్ , ఇతర ప్రముఖులతో సమావేశమవుతారు. ప్రవాస భారతీయుల సభ్యులతోనూ ఆయన సమావేశమవుతారు. భారత్, ఐర్లాండ్ దేశాలు సాంస్కృతిక సంబంధాలు, ఆర్థిక స్నేహ పూర్వక సంబంధాలను కలిగి వున్నాయి.

**NSD**

**GOYAL-US VISIT:**

వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ ఈరోజు నుంచి వాషింగ్టన్ లో పర్యటిస్తారు. భారత అమెరికాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభం కానున్న తరుణంలో పియూష్ గోయల్ పర్యటన జరుగుతోంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమీ సన్ గ్రీర్ తోనూ అమెరికా వాణిజ్యమంత్రి హోవార్డ్ లుటీనిక్ తోను చర్చలు జరుపుతారు . ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మో దీ అమెరికా సందర్శించినప్పుడు భారత్ , అమెరికా దేశాలు 2030 నాటికి తమ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేసి 500 బిలియన్ అమెరికా డాలర్లకు పెంచాలని నిర్ణయించారు. 2025 సంవత్సరానికి పరస్పర ప్రయోజనకరమైన బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్యం పై మొదటి విడత ఒప్పందాన్ని ఖరారు చేయాలని కూడా నిర్ణయించారు.

**NSD**

**EC-BYE ELECTION**

మహారాష్ట్ర శాసన మండలి లోని ఐదు స్థానాలకు జరిగే ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం కార్యక్రమాన్ని ప్రకటించింది. అమాష్యా పద్వీ , ప్రవీణ్ దాట్కే , రాజేష్ విటేకర్ , రమేష్ కరాద్ , గోపీచంద్ పదాల్కర్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన నేపధ్యంలో మండలిలో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. దీంతో ఈ స్థానాలను భర్తీ చేసేందుకు ఉప ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. మార్చి 10వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని , నామినేషన్ల దాఖలుకు చివరి గడువు మార్చి 17వ తేదీ. మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ మార్చి 20. అవసరమైతే మార్చి 27న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపడతారు.

**NSD**

**EVE CHAMPIONS TROPHY- CRICKET**

ఐసీసీ పురుషుల ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ లో భాగంగా దుబాయ్ లో రేపు జరిగే సెమీ ఫైనల్ మ్యాచ్ లో భారత్, ఆస్ట్రేలియా జట్లు ఆడతాయి. నిన్న జరిగిన చివరి గ్రూప్ మ్యాచ్ లో భారత్ న్యూజిలాండ్ ను 44 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు ముందు బౌలింగ్ ఎంచుకోగా భారత జట్టు 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసిది. లక్ష్య ఛేదనలో న్యూజీల్యాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో భారత జట్టు గ్రూప్ - ఏ లో ఆడిన అన్ని మ్యాచ్ లు గెలుచుకుని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. కాగా లాహోర్లో బుధవారం నాడు జరిగే రెండో సెమీ ఫైనల్ లో న్యూజిలాండ్ జట్టు, దక్షిణాఫ్రికాతో తలపడుతుంది.

**NSD**

**CDS-AUSTRALIA VISIT**

భారత సైనిక సిబ్బంది ప్రదాన అధికారి జనరల్ అనిల్ చౌహాన్ రేపటి నుండి ఆస్ట్రేలియాలో పర్యటిస్తారు. భారతదేశం , ఆస్ట్రేలియా మధ్య రక్షణ సహకార రంగంలో సంబంధాలను మరింతగా పెంచుకోవడం ఈ పర్యటన ఉద్దేశ్యం.

**NSD**

**GAURAV EP-I 03-03-2025**

**PM- GUJRAT MEETING**

Prime Minister Narendra Modi called for greater use of traditional knowledge and AI to support wildlife management. He also emphasized the use of AI, machine learning, and geospatial mapping for forest fire and wildlife conflict management, collaborating with BISAG-N and the Forest Survey of India. Chairing the 7th meeting of the National Board for Wildlife at Sasan Gir in Junagadh district today on the occasion of World Wildlife Conservation Day, he emphasized the importance of awareness on dolphin conservation through the involvement of the local population and villagers in these areas. He also advised organizing exposure visits for school children in dolphin habitat areas. During the meeting, the Prime Minister released the report of the first-ever riverine dolphin estimation conducted

in the country, which estimated a total of 6,327 dolphins. This pioneering effort involved surveying 28 rivers across eight states, with 3,150 mandays dedicated to covering over 8,500 kilometers. Uttar Pradesh recorded the highest numbers, followed by Bihar, West Bengal, and Assam.
Mr. Modi also laid the foundation stone of the National Referral Centre for Wildlife at Junagadh, which will function as the hub for coordination and governance of various aspects related to wildlife health and disease management. The Prime Minister announced the initiation of the 16th cycle of lion estimation to be conducted this year. He announced support for lion conservation in Barda Wildlife Sanctuary, focusing on prey augmentation and habitat improvements, as Asiatic Lions have naturally dispersed there. He emphasized the role of eco-tourism in wildlife conservation and stressed the need for improved travel and connectivity for wildlife tourism. The Prime Minister announced the establishment of a Centre of Excellence at the Wildlife Institute of India's SACON campus in Coimbatore to manage human-wildlife conflicts more effectively. The centre will enhance Rapid Response Teams with advanced tracking technologies and surveillance systems. It will also strengthen field practitioners' capacity to mitigate conflicts. He also introduced plans for expanding cheetah introductions to other regions, conserving tigers outside reserves, and launching a Gharial conservation project. He also unveiled a National Action Plan for the Great Indian Bustard and proposed a roadmap for better conservation of species like the Sloth Bear.

**EnC/PIB/1741 HRS**

**GAURAV EP-I 03.03.2025**

**PREZ. - AWARD EARLY**

President Droupadi Murmu today presented the 8th Visitors Awards at Rashtrapati Bhavan in New Delhi. Speaking on the occasion, she said several education institutions in the country have potential of achieving global brand value. She stressed on the need for further promotion of research in the country. The President also urged the leaders of higher education institutions to take new steps in the field of Artificial Intelligence.

**<><>DIWAKER/ADARSH/1702**

**GAURAV EP-I 03.03.2025**

**SHAH - GOA CRIMINAL LAW**

Union Home Minister Amit Shah is chairing a review meeting in New Delhi on the implementation of new criminal laws in Goa. Chief Minister of Goa, Dr. Pramod Sawant, and senior officials are attending the meeting. The implementation and current status of various new provisions related to police, prisons, prosecution, and forensics in Goa are being reviewed in the meeting. The new criminal laws were implemented nationwide on 1st July last year. They aim to make India's legal system more transparent, efficient, and adaptable to the needs of contemporary society.

**<><>DIPENDRA/1800 HRS**

**GAURAV EP-II 03.03.2025**

**EVE CHAMPIONS TROPHY- CRICKET**

In the ICC Champions Cricket Trophy, India will face Australia in the first semifinal in Dubai tomorrow. The Match is scheduled to begin at 2.30 pm IST. India defeated New Zealand by 44 runs in their final league match in Dubai last night. With this win, India topped Group A after winning all three of their group-stage matches. New Zealand will take on Group B winners South Africa in the second semi-final of the tournament in Lahore on Wednesday. The winners of the semi-finals will meet in the final on Sunday.

<><><>**PARAS/NET/CB/1645 HRS**

**GAURAV :: HC EP-I 03.03.2025**

**EC-BYE ELECTION**

The Election Commission has declared the election programme for the bye-election for five seats in the Maharashtra Legislative Council. The five vacancies have arisen due to the election of members, including Amashya Padvi, Pravin Datke, Rajesh Vitekar, Ramesh Karad, and Gopichand Padalkar, who were elected to the State Legislative Assembly. Therefore, the Election Commission has decided to hold five separate bye-elections to fill these seats. The notification for the elections will be issued on 10th March, with the last date to file nominations set for 17th March, followed by scrutiny of nominations the next day. The last date to withdraw nominations will be 20th March. If required, the polling will be held on 27th March, with the counting of votes taking place on the same day.

<><>**ANKITA APTE, MUMBAI, MAIL, 1619 HRS**

**GAURAV EP-I 03.03.2025**

**JAISHANKAR-UK**

External Affairs Minister Dr. S. Jaishankar will embark on an official visit to the United Kingdom and Ireland from tomorrow. According to the External Affairs Ministry, India and the UK share a Comprehensive Strategic Partnership, and the bilateral relations have strengthened across diverse areas, including defense, security, trade, economy, health, education, and people-to-people ties. During the visit, the External Affairs Minister will hold discussions with his counterpart, Foreign Secretary David Lammy, and will meet several other dignitaries. During his two-day visit to Ireland, Dr. Jaishankar will meet with his Irish counterpart Simon Harris and other dignitaries. He will also meet with members of the Indian community. India and Ireland share friendly bilateral relations based on shared democratic values, cultural ties, and growing economic engagements.

**<><><> Bhupendra/1547 HRS**

**GAURAV EP-I 03.03.2025**

**INDIA - BELGIUM**

India and Belgium today discussed the possibility of defense engagements in the Indo-Pacific, particularly in the maritime domain. Union Defence Minister Rajnath Singh held a meeting with Princess Astrid of Belgium and Defence Minister Theo Francken in New Delhi. During the meeting, they discussed ways and means to enhance defense industrial cooperation between the two countries. Rajnath Singh welcomed Belgian investments in the defense sector. He suggested that Belgian companies can play an important role by expanding their footprint in India and integrating Indian vendors into their supply chains. The two countries also agreed to explore an institutionalized defense cooperation mechanism.

**<><>DIPENDRA/1527 HRS**

**MN DP-I 03-03-2025**

**CDS-AUSTRALIA VISIT**

The Chief of Defense Staff, General Anil Chauhan will visit Australia from tomorrow. The purpose of the visit is deepening the ties between India and Australia in the realm of defence cooperation. During his visit, he will engage in wide-ranging discussions with senior officials from the Australian Department of Defence and military leadership of Australian Defence Force, including Australia’s Chief of Defence Force General Admiral David Johnston, their Secretary of Defence Mr Greg Moriarty and

the Chiefs of the three Services. This visit underscores the growing engagement between the two nations which share a commitment towards strengthening diplomatic and military collaboration under Comprehensive Strategic Partnership and fosters greater cooperation in the Indo-Pacific region.

**AKSHIT/0949**

**SHUKLA MP-I 03.03.2025**

**GOYAL-US VISIT**

With India and the US gearing up to start negotiations for a proposed bilateral trade agreement, Commerce and Industry Minister Piyush Goyal's Washington visit will begin today. Mr Goyal is likely to hold talks with US Trade Representative (USTR) Jamieson Greer and US Commerce Secretary Howard Lutnick. During the recent visit of Prime Minister Narendra Modi to Washington, India and the US announced their commitment to more than double the two-way commerce to 500 billion US Dollars by 2030 and negotiate the first tranche of a mutually beneficial, multi-sector Bilateral Trade Agreement (BTA) by fall of 2025. Last month, Mr Goyal stated that India and the US are committed to increasing bilateral trade to 500 billion US Dollars and negotiating a "strong" trade agreement within the next 6-8 months.